తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
17 అక్టోబర్ 2025
సంపుటి 59
సంచిక 3
పేజీలు 7
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

MRCB®
TAKE AWAY - EAT AWAY
NON-VEG SUPER MARKET
చందానగర్ వారి
ANNIVERSARY CELEBRATIONS 13th ANNIVERSARY

ప్రియమైన కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు మరియు కుటుంబ సభ్యులకు

## 13 వ వార్షికోత్సవ మరియు దీపావళి శుభాకాంక్షలు

SPECIAL OFFERS

**RAW ITEMS**
1. QUAILS (4+1) FREE

**BIRYANI ITEMS**
1. Chicken Biryani Mini (Rs. 10/- Cool Drinks Free)
2. Chicken Biryani Single (Rs. 20/- Cool Drinks Free)
3. Chicken Biryani Spl. (Rs. 30/- Cool Drinks Free)
4. Chicken Biryani Family Pack (Rs. 40/- Cool Drinks Free)
5. Chicken Biryani Jumbo Pack (Rs. 50/- Cool Drinks Free)

BUY BIRYANI GET 1 COOL DRINK FREE

**COOKED ITEMS**
1. QUAILS (4+1) FREE
2. LEG JOINTS (4+1) FREE
3. LEGS (4+1) FREE
4. CHICKEN LOLLIPOP (4+1) FREE
5. ANY NON-VEG CURRY (Buy 1 Kg + Get 4 Chapathi Free)

మావద్ద: ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ కూడా లభించును.

MUTTON, NATUKODI, FISH, PRAWNS ANY BIRYANI GET 1 COOL DRINK FREE

Note: Offer Validity From 10-10-2025 to 17-10-2025

Beside Lingampally Bus Stop Main Road, CHANDANAGAR, Hyd-50.
For More Details Contact : 9697979745
T.S. RAO - 8686864445 | M.M. RAO - 8341954828

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
17 అక్టోబర్ 2025
సంపుటి 59
సంచిక 3
పేజీలు 7
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




- 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి
- 80 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు
- 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం
- రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు ఆమోదం
- ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల నిర్వహణ కు నిర్ణయం
- ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు 10 ఎకరాల కేటాయింపు
- నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి అదనంగా 7 ఎకరాల భూమి కేటాయింపు

☞ 2

## స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




- ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధన తొలగించి చట్టాన్ని మార్చేందుకు ఆమోదం
- ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రివర్గం నిర్ణయం

2

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ. 2.37 కోట్ల విలువైన బంగారం పట్టివేత



- కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్‌కు వచ్చిన ప్రయాణికుడు
- డీఆర్ఐ అధికారుల తనిఖీల్లో 7 బంగారు కడ్డీలు గుర్తింపు
- 1.8 కిలోల బరువు ఉన్న ఈ కడ్డీల విలువ రూ. 2.37 కోట్లు ఉంటుందని అంచనా

☞ 2

## బీసీ రిజర్వేషన్లు... సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

- స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
- 50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి

2



## మధ్యాహ్న భోజనంలో కప్ప..

### – మహబూబ్ నగర్ జిల్లా స్కూలులో కలకలం

- పప్పులో కప్ప కనిపించడంతో విద్యార్థులు షాక్
- అప్పటికే భోజనం పూర్తిచేసిన కొందరు విద్యార్థులు
- పాఠశాలకు చేరుకుని టీచర్లపై మండిపడ్డ విద్యార్థుల తల్లిదండ్రులు



తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 16) : మహబూబ్ నగర్ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. పాఠశాల లోని విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనంలో కప్ప కనిపించడంతో విద్యార్థులు నివ్వెరపోయారు. అప్పటికే కొంతమంది విద్యార్థులు భోజనం చేయడంతో వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని సీసీకుంట మండలం లాల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స-ుమారు 270 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ఓ విద్యార్థికి పప్పు వడ్డిస్తుండగా అందులో నుంచి చనిపోయిన కప్ప బయటపడింది. దీంతో భోజనం చేయకుండా ఇంటికి వెళ్లిన విద్యార్థులు తమ .....

☞ 3

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు

- ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ పిటిషన్
- పిటిషన్‌ను పరిశీలిస్తున్నట్లు ఈసీ చెప్పిందన్న హైకోర్టు
- అందుకే ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు




తరంగాలు న్యూస్ / డెస్క్(అక్టోబర్ 16) : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ ముగించింది. ఈ పిటిషన్‌ను చట్ట ప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని, ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు సీజే ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది.

పిటిషనర్ల తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు....

☞ 2

## బీఆర్ఎస్ నేత రాసిన 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



- పిన్నింటి విజయ్ కుమార్ రాసిన పుస్తకం 'నా ఆలోచనలు'
- కేసీఆర్ నాయకత్వం, తెలంగాణ ఉద్యమంపై రాసిన వ్యాసాల సంకలనం ఈ పుస్తకం
- చదవడం తగ్గుతున్న రోజుల్లో యువ రచయితలను ప్రోత్సహించాలని కేటీఆర్ పిలుపు

వివరాలు 2 లో..

## నిన్న రాత్రి ఏం జరిగిందంటే..!

### - పార్టీ పెద్దలకు వివరించిన కొండా సురేఖ

మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసిన కొండా సురేఖ

తన విషయంలో జరుగుతున్న పరిణామాలను వారికి తెలిపిన కొండా సురేఖ

సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారన్న మంత్రి



వివరాలు 2 లో..

# నిన్న రాత్రి ఏం జరిగిందంటే..!

## - పార్టీ పెద్దలకు వివరించిన కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 16) : తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లను కలిసి నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలను వారికి వివరించారు. గత కొంతకాలంగా తన విషయంలో జరుగుతున్న అంశాలను ఆమె వారికి తెలియజేశారు. భేటీ అనంతరం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, తన సమస్యను పరిష్కరించడా నికి పార్టీ పెద్దలు హామీ ఇచ్చారని తెలిపారు. వారు ఈ విషయాన్ని పరిష్కరిస్తామని చెప్పారని, కాబట్టి మిగిలిన విషయాలను వారే చూసుకుంటారనే నమ్మకంతో ఉన్నానని అన్నారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని కొండా సురేఖ మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌లకు వివరించినట్లు తెలుస్తోంది. తనను ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఫిర్యాదు చేశారు. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలను, వారితో జరిగిన



చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలను ఆమె తెలియజేశారు. సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను బెదిరిస్తున్నారనే ఆరోపణలతో మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ప్రభుత్వం ఆ బాధ్యతల నుంచి తప్పించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో సుమంత్ ఉన్నారన్న సమాచారంతో సాధారణ దుస్తుల్లో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు. ఈ క్రమంలో సుస్మిత మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలపై విమర్శలు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని, ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధం లేని 12 వేలకు పైగా ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల కమిషన్ తరపున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని కోర్టుకు తెలిపారు. ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని, కానీ అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదని కోర్టుకు తెలియజేశారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సమయంలో పిటిషన్ దాఖలు చేయడాన్ని తప్పుబట్టారు. కాబట్టి ఆ పిటిషన్ విచారణార్హం కాదని కోర్టుకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్లపై విచారణ ముగించినట్లు తెలిపింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈసీ తెలిపినందున ప్రత్యేక ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది.

# బీఆర్ఎస్ నేత రాసిన 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 16) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువ రచయితలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకుడు పిన్నింటి విజయ్ కుమార్ రాసిన వ్యాసాల సంకలనం 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆయన తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పుస్తక పఠనం అలవాటు తగ్గిపోతున్న ప్రస్తుత కాలంలో విజయ్ కుమార్ వంటి యువకులు పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. తెలంగాణ ఉద్యమం, ప్రాంతీయ, జాతీయ అంశాలపై విజయ్ కుమార్‌కు మంచి అవగాహన ఉందని, ఆయన వ్యాసాల్లో అది స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు. గొప్ప సామాజిక స్పృహతో, కేసీఆర్ నాయకత్వంపై ఉన్న నమ్మకంతో రాసిన ఈ వ్యాసాల సంకలనాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం రచయిత విజయ్ కుమార్‌ను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు రచయితకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు శేరి సుభాష్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్ తదితరులు పాల్గొని విజయ్ కుమార్‌ను అభినందించారు.

# రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 16) : వర్షాకాల సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించనున్నట్టు అంచనా వేసిన నేపథ్యంలో, ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.



రాష్ట్రంలో దిగుబడి సాధించిన ధాన్యంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లేదా 20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది. ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు తీసుకోవడమే కాకుండా, ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా మూడు (3) వ్యవసాయ కళాశాలలు, హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో ఏర్పాటుకు ఆమోదం. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్ల కోసం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు పిల్లలకు మించి సంతానం కలిగిన వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై చర్చించిన మంత్రి మండలి, గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభి ప్రాయం వ్యక్తం కావడంతో ఆ నిబంధనను ఎత్తివేసేందుకు అంగీకరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు 10 ఎకరాలు కేటాయించింది. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీర్మానం. ఈ యూనివర్సిటీ అడ్మిషన్లలో తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కోరింది. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి మెట్రో 2%ూ, 2దీ% విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. అందుకు సాధ్యా సాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు. అధికారుల కమిటీ అందించే నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సమగ్రంగా అధ్యయం చేస్తుంది. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఆమోదం. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా ఆ శాఖకు 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ తీర్మానం. కృష్ణా - వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకారం. మన్ననూర్ - శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి మీడియా సమావేశంలో వివరించారు.

# స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 16) : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులనే నిబంధనను తొలగించి, చట్టాన్ని మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు కూడా పోటీకి అర్హులవుతారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశం వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు తెలిపారు. పలు రంగాలకు భూకేటాయింపులు జరిపేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా మూడు వ్యవసా-య కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50 శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేసిందని అన్నారు. నల్సార్ యూనివర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తామని, రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. కేంద్రం కొనుగోలు చేసినా చేయకపోయినా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీని వేశామని అన్నారు. మెట్రో రెండో దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్లు..

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

తరంగాలు న్యూస్ / డెస్క్ (అక్టోబర్ 16) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను పెంచాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రిజర్వేషన్లు 50 శాతం పరిమితికి లోబడే ఉండాలని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను కొట్టివేసింది. అవసరమైతే పాత రిజర్వేషన్ల విధానంతోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ప్రభుత్వానికి సూచించింది. వివరాల్లోకి వెళితే, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు గతంలో స్టే విధించింది. ఈ స్టేను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే నిర్వహించి, శాస్త్రీ-యంగానే రిజర్వేషన్లను పెంచాలని నిర్ణయించామని, దీనిపై అసెంబ్లీలో కూడా అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని కోర్టుకు వివరించారు. అయితే, రిజర్వేషన్లు 50 శాతం మించరాదని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన కృష్ణమూర్తి తీర్పు స్పష్టంగా చెబుతోందని ప్రతివాదుల తరఫు న్యాయవాది బలంగా వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ కొనసాగు తున్నందున తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఈ దశలో పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేమని పేర్కొంటూ కొట్టివేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా ఈ కేసులో విచారణను కొనసాగించాలని హైకోర్టుకు సూచించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మళ్లీ ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. త్వరలో జరగనున్న కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన కోసం 18 న జరిగే తెలంగాణ బంద్ కు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు

కల్వకుర్తి.అక్టోబర్ 16.తరంగాలు ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్ర బిసి జేఏసీ పులుసు మేరకు తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కల్వకుర్తి బీసీ సంఘాల నేతలు,వివిధ పార్టీలనాయకులుపిలుపునిచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ శిబిరం వద్ద తెలంగాణ బంద్ పోస్టర్ ని విడుదల చేశారు.తెలంగాణలో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది.అదేవిధంగాబీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఐక్యంగా అందరిని కలుపుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్,బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు



రాజేందర్, బహుజన మేధావి కానుగుల జంగయ్య,కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సిపిఎం పరుశరాములు , ఎమ్మార్పీఎస్.వీరస్వామి,శేఖర్ఊరుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎల్లయ్య గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు..

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై పోరాడాలి.
- సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్
- న్యూడెమోక్రసీ నాయకుల వెల్లడి
- కూసుమంచి మండలకేంద్రంలో వామపక్ష పార్టీల సమావేశం



పాలేరు ఆర్సీ, 16 అక్టోబర్ (తరంగాలు) : బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ'- (బీసీ జేఏసీ) 'బంద్ ఫర్ జస్టిస్' 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు కూసుమంచి మండలకేంద్రంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, వామపక్ష పార్టీల నాయకులు మల్లేష్ , ఐ వెంకన్న, చాపల సత్యనారాయణలు తెలిపారు. కూసుమంచి మండలకేంద్రంలో గురువారం వామపక్ష పార్టీల సమావేశంలో వారు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శా-సనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే ఆగిపోయాయన్నారు. రిజర్వేషన్లు బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బీసీల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రోజు ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, మోడీని ఒప్పించి పార్లమెంటులో బిల్లు పెట్టి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీయూసీఐ నాయకులు నామాల ఆజాద్, సీపీఐ నాయకులు మట్టే లింగయ్య, పాల్గొన్నారు.

# నా ప్రాణం ఉన్నంతవరకు జనని ఫౌండేషన్ పేరా కలకొండలో ఎనలేని సేవలు చేస్తా చింతపల్లి వెంకటయ్య గౌడ్

అక్టోబర్ 16, తరంగాలు ప్రతినిధి మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్.తన కూతురు జనని. చనిపోయిన నాటినుండి తన కూతురు పేరుతో జనని ఫౌండేషన్ ఏర్పాటు చేసి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ ప్లాంట్. బాత్రూమ్స్.క్రికెట్ కిట్స్. వాలీబాల్ కిట్లు. బుక్స్ .ప్లేట్స్. ఇవ్వడం జరిగింది. కలకొండ గ్రామంలో యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించాలని యువతకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. చింతపల్లి వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామ యువత నలుగురికిఆదర్శంగా నిలవాలని మంచి మంచి ఉద్యోగాలు సాధించాలనీ తాలూకా స్థాయి నుండి జాతీయస్థాయి గేమ్స్ ఆడి గ్రామానికి మంచి పేరు తేవాలి అంటూ విద్యార్థులకు ఆర్థిక సాయంతో పాటు సంబంధిత ఆటలకు సంబంధించి స్పోర్ట్స్ మెటీరియల్ కు సంబంధించిన ఆర్థిక సాయం తనవంతుగా చేయడం జరిగింది. అలాగే గ్రామంలో ప్రమాదాలు జరుగుతున్నాయి మరణాలు పెరుగుతున్నాయి కుటుంబంలో దుఃఖ శ్లోకం మిగులుతుంది. ప్రమాదాలు నివారించడానికి కలకొండ గ్రామంలో ప్రధాన రోడ్లకు ఇరువైపులా భారీ గేట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. చిన్నారులకు వాహనాలు నడిపే టప్పుడు రోడ్డు దాటేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కలకొండ గ్రామంలో భారీ గేట్స్ ఏర్పాటు చేశారు.అది తన కూతురు జనని పేర ఏర్పాటు చేసిన జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ అటు మాడుగుల ప్రధాన రోడ్లకుఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడంతో పాటు రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఇలా ఉండగానే ఆ గ్రామంలో ఎవరు చనిపోయిన ఆ కుటుంబానికి ఆసరాగా ఉంటూ జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు చనిపోయిన కుటుంబానికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ అందిస్తున్నారు.వీటికి తోడు సైబర్ క్రైమ్ దొంగతనాలకు ప్రమాదాల నివారణకు గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో అందరూ కామదేవతగా కొలుచుకునే దేవాలయాలు సైతం పునర్నిర్మాణం చేయించడం జరిగింది. ఇప్పటివరకు దాదాపు రెండు కోట్ల వరకు అమౌంట్ ఖర్చు చేసి రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామ అభివృద్ధికి జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఒక ప్రత్యేకంగా నిలిచారు. ఇకముందు కూడా గ్రామంలో ఏ అవసరత ఉన్న ఎవరికైనా ఏ పని కావాలన్నా నా వంతుగా నేను ముందు ఉండి సాయం సపోర్ట్ అందిస్తాను అని ఈ సందర్భంగా తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయికి ఎంబిబిఎస్ సీట్ డాక్టర్ సీట్ వచ్చినందున ఆ అమ్మాయిని శాలువాతో సన్మానించి తనవంతుగా 5 వేల రూపాయలు అమ్మాయికి ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగంగానే క్రీడల్లో పాల్గొన్న చిన్నారులను అభినందించడానికి మాడుగుల మండలానికి చెందిన సీఐ వేణుగోపాల్. ఎస్సై రాఘవేందర్ గౌడ్. జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. గ్రామ పెద్దలు. గ్రామ యువకులు. విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.









# మధ్యాహ్న భోజనంలో కప్ప.. మహబూబ్ నగర్ జిల్లా స్కూలులో కలకలం

మొదటిపేజీ తరువాయి.. తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అప్పటికే కొందరు విద్యార్థులు భోజనం చేయడంతో వారి ఆరోగ్యంపై ఆందోళన నెలకొంది. అయితే, ఈ విషయం బయటకు పొక్కకుండా పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు జాగ్రత్త పడ్డారని సమాచారం. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, ఉపాధ్యాయులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, లాల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కప్ప వచ్చినట్లు ఫిర్యాదు అందిన మాట వాస్తవమేనని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ధృవీకరించారు. దీనిపై పూర్తి విచారణ చేపడతామని ఆయన తెలిపారు.

# ఉదారత్వాన్ని చాటుకుంటున్న గౌరీ జువెలర్స్ ఏమి రెడ్డి కుటుంబ సభ్యులు



కల్వకుర్తిఅక్టోబర్ 16 తరంగాలు ప్రతినిధి తలకొండపల్లి మండల కేంద్రంలోనీ గ్రామాలలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబ సభ్యులు ఎవరు మరణించిన వారి కుటుంబానికి తమవంతుగా ఆర్థికసహా-యాన్ని అందిస్తూ ఇటీవల 07/10/2025 రోజున చుక్కాపూర్ గ్రామానికి చెందిన దొడ్డిపెద్దజంగయ్యమరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు గౌరీ జువెలర్స్ ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ ఏమిరెడ్డి పాండురంగారెడ్డి వాళ్ళ తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమిరెడ్డిసుదర్శనమ్మ-అల్వాల్ రెడ్డి, మరియు ఏమిరెడ్డి భారతమ్మ-మాధవరెడ్డిజ్ఞాపకార్థం5000రూపాయలనుఅందించడంజరిగింది.అలాగే తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుడోకూరి ప్రభాకర్ రెడ్డి3000రూపాయలు స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ1000 మొత్తం9000రూపాయలను మృతుడి కుమారుడు దొడ్డి శ్రీశైలం కు అందించడం జరిగింది! ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దాసరి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు కాలూరి నరసింహ, తొగరి శివ, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

## - బిజెపి మండల అధ్యక్షుడు చీమల బిక్షపతి యాదవ్



పర్వతగిరి, అక్టోబర్ 16 (తరంగాలు) : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన మొక్కజొన్న పండించే రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలనీ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చీమల బిక్షపతి యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ..మండలంలో అనేకమంది రైతులు రోడ్లపై మక్కలను ఆరబోయగా, అకాల వర్షంతో పంటంతా తడిసి ఇబ్బందులకు గురయ్యారని, ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా క్వింటా ఒక్కంటికి 2400 వందల రూపాయల చొప్పున రైతుల వద్ద కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయక పోవడం వల్ల, దళారులు రైతుల వద్ద తక్కువ ధరకు అనగా 1800 మాత్రమే కొనుగోలు చేస్తున్నారనీ,దీనివల్ల రైతులకు అపార నష్టం జరుగుతోందని, ఇప్పటికైనా రైతులు పండించిన జొన్నలను క్వింటాకు 2400 రూపాయల చొప్పున కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సీపీఆర్ పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16: అకస్మాత్తుగా అనుకోకుండా వచ్చే గుండె పోటు నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం సీపీఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీసీ మద్దతు మాటల్లో కాదు పోరాటంలో చూపించండి

- బీసీల ఆత్మగౌరవంతో బీఆర్ఎస్ రాజకీయాలు
- మద్దతు కోసం బీసీ లోస్తే రాజకీయాలెందుకు..?
- బీసీ వచ్చి మద్దతు కోసం మీ గడప తట్టాలా...?
- బీసీలపై కాంగ్రెస్ కున్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు
- బీసీల కోసం బీ.ఆర్.ఎస్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమా..?
- యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 16, తరంగాలు : రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి పోరాటానికి సిద్ధమౌతున్న సమయంలో బీ.ఆర్.ఎస్ రాజకీయాలు చేయడం పట్ల బీసీల వ్యతిరేకిగా మారుతున్నారని యువజన కాంగ్రెస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనలో యాకాంతం మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల పక్షపాతిగా వారి హక్కులను రాజ్యాంగబద్ధంగా ఇచ్చేందకు రాష్ట్రంలో ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పాడుతున్న క్రమంలో రిజర్వేషన్ల అంశంలో ఎప్పటికప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ.ఆర్.ఎస్ పార్టీ అన్ని విధాలుగా రాజకీయాలకు అతీతంగా బీసీల రిజర్వేషన్లకు మద్ధతివ్వాల్సిందిపోయి చిత్తశుద్ధితో రిజర్వేషన్ల సాధనకు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని గురించి తరచూ తప్పుడూ ప్రచారం చేస్తూ రాజకీయ లబ్దినే ఆశించడం ఆ పార్టీకి రాజకీయ లబ్ది మాత్రమే ప్రధానం ప్రజల మనోభావాలతో పని లేదని చెప్పకనే చెబుతున్నారని ఇప్పటికైనా బీ.ఆర్.ఎస్ అసలు రంగును ప్రజలు గుర్తిస్తేనే ఎవరు బీసీల పక్షపాతి అనే విషయాన్ని గమనించగలుగుతారని యాకాంతం కోరారు. బుధవారం బీఆర్ఎస్ భవన్‌లో బీసీ జేఏసీ రాష్ట్ర బంద్‌కు మద్దతు కోరుతూ కలిసిన సంధర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు బీసీలను తప్పుదారి పట్టించే విధంగా ఉన్నాయని యాకాంతం అభిప్రాపడ్డారు. కాంగ్రెస్ మొదటి నుండి బీసీల రిజర్వేషన్ల అంశంపై అబద్దాలు చెబితే మీరు మాత్రం బీసీలకు చేసిన న్యాయం ఏంటో చెప్పాలని యాకాంతం అన్నారు . హైకోర్టులో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటీషన్లు దాఖల్కెనపుడు బీ.ఆర్.ఎస్ పార్టీ నిజంగా బీసీల పక్షాన నిలబడి పోరాటం చేసే అలోచనే ఉన్నట్లైతే పిటీషన్‌లో ఇంప్లీడ్ కావాలని యావత్తు బీసీ సమాజం కోరినా ఎందుకు అవ్వలేదో కేటీఆర్ బీసీ సమాజానికి చెప్పాలని యాకాంతం డిమాండ్ చేశారు. నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం చేస్తున్న ప్రతి పనిని విమర్శించడమే గాక తప్పులు వెతుకుతూ తప్పుడు ప్రచారం చేస్తున్న బీ.ఆర్.ఎస్, కేటీఆర్ లు రిజర్వేషన్లను బాహాటంగా అడ్డుకుంటున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఏనాడ్కెనా నిలదీసిందా అని యాకాంతం ప్రశ్నించారు. కేవలం కాంగ్రెస్ పై బురద జల్లి రాజకీయ లబ్దిని పొందడమే లక్ష్యంగా సాగుతున్న బీఆర్ఎస్ రాజకీయాలను బీసీలు త్వరలోనే గుర్తిస్తారని అలా గుర్తించిన రోజు బీఆర్ఎస్ రాష్ట్రంలో నామరూపాలు లేకుండా పోతుందని యాకాంతం అన్నారు.

# మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి నిరసన



తరంగాలు న్యూస్ / సంగారెడ్డి , అక్టోబర్ 16 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో ఐడీఎస్ఎంటీ కాలనీ బాధితులు గురువారం మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి ధర్నా చేపట్టారు. ఐడీఎస్ఎంటీలో నిర్మించుకున్న ఇండ్లను తమ భూమి అంటూ అక్రమార్కులు కూల్చివేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. 20 ఏళ్ల క్రితం మున్సిపల్ అధికారులు పట్టాలు పంపిణీ చేసిన ప్లాట్లను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్న మున్సిపల్, పోలీస్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. న్యాయబద్ధంగా కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను ఆక్రమించుకుంటే ఊరుకునేది లేదని, ప్రాణ త్యాగానికైనా సిద్ధమని నినాదాలు చేశారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయానికి తాళం వేసి ఆందోళన చేస్తున్న బాధితులను పోలీసులు అదుపులోకి తీసుకొని పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన సదస్సు



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 16, తరంగాలు ఇండియన్ సోషల్ ఇనిస్ట్యూట్ బెంగళూరు వారి సంయుక్త సహకారాలతో లోడి సాంఘిక సేవా సంస్థ, ఎఫ్ఎంఎం సొసైటీ, సిరి సొసైటీ రికార్డ్ సొసైటీ వారి ఆధ్వర్యంలో లోడీ సాంఘిక సేవా సంస్థ ఫాతిమా నగర్ ప్రధాన కార్యాలయం నందు పంచాయతీ రాజ్ చట్టంపై ఇండియన్ సోషల్ ఇనిస్ట్యూట్ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల కోఆర్డినేటర్ ఈ కరుణారావు అధ్యక్షతన మూడు రోజులపాటు యువతి,యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ మధు, ప్రముఖ న్యాయవాది డా.గోపికా రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మధు మాట్లాడుతూ యువతి యువకులకు పంచాయతీ రాజ్ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు,విధివిధానాలు, అధికారుల బాధ్యతలు రాజ్యాంగంలోని 73వ ఆర్టికల్ గురించి వారికి క్లుప్తంగా వివరించారు. గ్రామసభ,వార్డు సభ అంటే ఏమిటి..? ఫిర్యాదులు, ప్రజాసమస్యలు, సోషల్ ఆడిట్ పై అవగాహన కల్పించారు. అనంతరం న్యాయవాది డాక్టర్ గోపిక రాణి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ చట్టంలోని మహిళల ప్రాధాన్యత, వారి రిజర్వేషన్, మరియు వారి బాధ్యతలను వివరించారు. ప్రస్తుతం సమాజం బాగుకోసం గ్రామ పరిధిలో మహిళలు ముందు వరుసలో ఉండాలన్నారు. లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ మూడు రోజులపాటు పంచాయతీరాజ్ చట్టంపై తెలుసుకున్న విధి విధానాలు, విషయాలను యువతి యువకులు మీ మీ గ్రామాలలోని యువతి యువకులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత మీపై ఉందన్నారు. లోడి సాంఘిక సేవా సంస్థ కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతీ యువకుల పైనే ఉందని, సమాజంలో మీరు గొప్ప నాయకులుగా ఎదగాలని సూచించారు. మూడు రోజులపాటు యువతి యువకులను ఎంతో చైతన్యపరిచిన కోఆర్డినేటర్ వీరబాబు, సురేష్ లను న్యాయవాది ఈ కరుణారావు అభినందించారు.





# రిజర్వేషన్ సాధనకై "ముదిరాజ్" లతో ముఖా ముఖి

## - మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

పర్వతగిరి,అక్టోబర్ 16 (తరంగాలు) : పర్వతగిరి మండలం ఏనుగళ్ళు గ్రామంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన పల్లె పల్లెకు మెపా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ఏనుగల్లు గ్రామ కులపెద్ద మనిషి నర్ర సూరయ్య, చెట్టబోయిన రాములు ముదిరాజు,సొసైటీ అధ్యక్షులు తోట రాములు,మొద్దు సత్యం ముదిరాజ్ ల పిలుపు మేరకు ఏనుగల్లు గ్రామం కు రావడం సంతోషంగా ఉందని, ముదిరాజ్ ల విద్య,ఉద్యోగ సాధికారత సాధన కోసం మెపా కృషి చేస్తుందని, ముదిరాజ్ లని బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చడం కోసం ప్రతి ముదిరాజ్ పార్టీలకు అతీతంగా కలిసి రావాలని అన్నారు. అనంతరం మెపా రాష్ట్ర సలహదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ ఉద్యమానికి మెపా మద్దతు ఇస్తుందని అన్నారు. అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ లు ఏ పార్టీలో ఉన్న వారి అభివృద్ధి కోసం మెపా పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఏనుగల్లు ముదిరాజ్ ల ఐక్యత అందరికీ ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, పులి రాజేష్ ముదిరాజ్, పెండ్యాల కృష్ణ ముదిరాజ్,ఏనుగల్లు ముదిరాజ్ పెద్దలు చెట్టబోయిన రాములు, నర్రా సూరయ్య, తోట రాములు, మొద్దు సత్యం, మొద్దు సుధాకర్,దేవేందర్, కుమారస్వామి యాకయ్య, రవి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






# అధికారులమని చెప్పి.. 5.5 తులాల బంగారం చోరీ

తరంగాలు / మెదక్, అక్టోబర్ 16 : తాము స్పెషల్ పోలీసులము అని మాయమాటలు చెప్పి వారి నుంచి 5.5 తులాల బంగారు ఆభరణాలను చోరీ చేసిన సంఘటన పాపన్న పేట మండలంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్న పేట మండలం నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన భూసనెల్లి కిషన్, భార్య మణెమ్మ బుధవారం ఎల్లుపేట గ్రామంలో తమ బంధువుల ఇంటికి ఫంక్షన్ కు స్కూటీ మీద వెళుతున్నారు. కొత్తపల్లి గ్రామా శివారులో కొత్తగా నిర్మించిన వంతెన వద్ద కు రాగానే ఇద్దరు వ్యక్తులు బుల్లెట్ వాహనం పై వచ్చి స్కూటీ వాహనం పై ప్రయాణిస్తున్న దంపతులను ఆపి తాము అధికారులమని చెప్పి బండి డిక్కీ తెరవమని ఆదేశించడంతో వారు డిక్కీ తెరవడం తో అందులో ఏమీ లేదు. అప్పటికే చోరి చేయడానికి సిద్ధంగా ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులలో ఒకరు బండి దిగి వచ్చి ఒంటీ మీద బంగారం ఎందుకు పెట్టుకున్నారు, ఈ దారిలో దొంగలు తిరుగుతున్నారని, జాగ్రత్తగా ఉండాలని మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి మెడలో ఉన్న 4 తులాల పుస్తెల తాడు, 1.5 తులాల గుండ్లు ఏనలు మొత్తం 5.5 తులాల బంగారం కర్చీఫ్ లో మూట కట్టించారు. ఆ మూటను స్కూటీ డిక్కీలో వెయమని సూచించడంతో దంపతులకు అనుమానం వచ్చి ఎందుకు వేయాలని అడిగితే మేము స్పెషల్ పోలీసులము, మీ రక్షణ



మా బాధ్యత అని చేప్పడంతో వారి మాటలను పూర్తిగా నమ్మిన దంపతులు బంగారం మూటను డిక్కీ లో వేసారు. కాగా నిందితుల్లో ఒక్కడు ఆ ఆభరణాలను ఫంక్షన్ కు వెళ్ళిన తరువాత అక్కడ ధరించవచ్చని దంపతులను మాటల్లో పెట్టి డిక్కీ లో చేయి పెట్టగా.. చేయి తీయమని భూసనెల్లి కిషన్ వాదించే క్షణకాలంలోనే బంగారం మూటను దొంగిలించారు. ఇది గమనించని దంపతులు అర కిలోమీటరు దూరం పోయాక అనుమానం తో డిక్కీ తెరచి చూడగా అప్పటికే మూట లేక పోవడంతో బంగారం చోరీ జరిగిన విషయం గ్రహించి లబోదిబోమన్నారు. చోరీ జరిగిన విషయం వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగా పాపన్న పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారిని పోలీసు స్టేషన్ తీసుకొని వెళ్లి, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న బంధువులు ఇంటికి చేరుకున్నారు. ఇళ్ళాంత బంధువుల తో నిండి పోయింది బాధితులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తూన్నారు

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే) సందర్భంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ & షార్ట్ ఫిల్మ్ పోటీలు

## - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

తరంగాలు / మెదక్, అక్టోబర్ 16 : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని మెదక్ జిల్లా పరిధిలోని ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకునే పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను ప్రతిబింబించే విధంగా రూపొందించిన తాజా మూడు (3) ఫోటోలు లేదా మూడు నిమిషాల లోపు నిడివి గల షార్ట్ ఫిల్మ్ పోటీల కోసం సమర్పించవచ్చని చెప్పారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 10 %ఇ% 8 సైజు ఫోటోలు, వాటి సాఫ్ట్ కాపీలు (పెన్ డ్రైవ్‌లో), షార్ట్ ఫిల్మ్ (పెన్ డ్రైవ్‌లో)



ఈ నెల 23వ తేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని పిఆర్ఓ సెక్షన్‌కి అందజేయాలని తెలిపారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవలు, అలాగే పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలు ఆధారంగా రూపొందించిన అంశాలను మాత్రమే సమర్పించాలని సూచించారు. గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం 2025 అక్టోబర్ వరకు తీసిన ఫోటోలు, షార్ట్ ఫిల్మ్‌లే ఈ పోటీలకు అర్హులని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

# ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి

తరంగాలు / హైదరాబాద్, అక్టోబర్ 16 : ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి బోరబండలో ఆమె ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించి కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుతో ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ఉపఎన్నిక



ప్రచారంలో ప్రజలకు తెలుపుతూ బిఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బూత్ ఇంచార్జీలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు నుంచే మద్యపాన మార్పు ఉద్యమం ప్రారంభం

తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 : మునుగోడు నుంచే మద్యపాన సంస్కరణకు నాంది పలుకుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న సామాజిక హిత నిర్ణయాలు రాష్ట్రానికి ఆదర్శమని మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దోనూరి జైపాల్ రెడ్డి తెలిపారు. నారాయణపురం లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం బానిసత్వం తగ్గించేందుకు వైన్ షాపులను సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే అనుమతించడం, సిట్టింగ్ పర్మిషన్, బెల్ట్ షాపులు రద్దు చేయడం, అలాగే వైన్ షాపులు ఊరుకి బయట ఉండాలన్న ఆదేశం తీసుకోవడం, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని చారిత్రాత్మక నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఆదేశం కాదు ఉద్యమం అని ఈ నిర్ణయం వెనుక ఉన్న సామాజిక ఉద్దేశం అర్థం చేసుకునే బాధ్యత మన అందరి పైన ఉందని అని తెలిపారు. అలాగే టెండర్లలో స్థానికులు మాత్రమే పాల్గొని, ఎమ్మెల్యే విజన్‌కు అండగా నిలవాలని కాంగ్రెస్ కేడర్, రాజన్న అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు.



# 18న బీసీ బంద్ లో అందరూ పాల్గొనాలి

తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 : బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న జరిగే బందులో బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని బందును జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ కోరారు. బీసీల ఆందోళనలకు పార్టీ మద్దతు ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా ప్రకటించడంతో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు రాష్ట్ర బందులో భాగస్వాములు కావాలని కోరారు. బీసీల మీద ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని, రిజర్వేషన్లను రూపకల్పన చేసి అమలు చేసే విషయంలో నామమాత్రంగా చేసి చేతులు దులుపుకున్నారని, ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారని, మార్కెట్ కమిటీలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఈ సందర్భంగా అన్నారు. ప్రజలు వాస్తవాలను ఇప్పుడిప్పుడే



తెలుసుకుంటున్నారని రాష్ట్ర బందులో అధిక సంఖ్యలో పాల్గొని బందును జయప్రదం చేయాలని, వివిధ సంస్థలు వ్యాపారస్తులు అన్ని వర్గాల ప్రజలు బందుకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

- నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




తరంగాలు / మెదక్ , అక్టోబర్ 16 : ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పొడిచన్ పల్లి గ్రామంలోని సింగిల్ విండో ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను, గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను కలెక్టర్ పరిశీలించారు. ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని, తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు, కొనుగోలు కేంద్రలాలో సమస్యలు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే తప్పకుండా పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలని తెలిపారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, రైతులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈ నెల 18న జరిగే రాష్ట్ర బందును విజయవంతం చేయండి



తరంగాలు / గరిడేపల్లి, అక్టోబర్ 16 : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి( జె ఏసి ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు సిపిఐ ( ఐ ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ పూర్తిస్థాయి మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు అన్నారు. వెలిదండ గ్రామంలో గురువారం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 న నిర్వహించే రాష్ట్ర బందుకు పార్టీలకు అతీతంగా బడుగుబలహీన వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టి అంజయ్య, సిహెచ్ పెద్ద సాంబయ్య, వి లచ్చయ్య, చింతమల్ల, అంజయ్య, సిహెచ్ లక్ష్మయ్య, గండు నాగేశ్వరరావు, కామల్ల శ్రీను, మల్లబుదాసు సంతోష్, వల్లభ దాసు మల్లమ్మ, వెంకటమ్మ, సువార్త, రూప, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ‘కేజీఎఫ్ 3’పై సోషల్ మీడియాలో ప్రచారం.. ఆ పోస్ట్ నిజమేనా?



పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన ‘కేజీఎఫ్’ సిరీస్‌లోని మూడో భాగం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ‘కేజీఎఫ్ చాప్టర్ 2’ క్లైమాక్స్‌లో మూడో భాగానికి సంబంధించిన హింట్ ఇవ్వడంతో, దీనిపై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. ఈ నేపథ్యంలో, ‘కేజీఎఫ్ చాప్టర్ 3’ ఫైనల్ డ్రాఫ్ట్ సిద్ధమైందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. దీనికి కారణం దర్శకుడు ప్రశాంత్ నీల్ పేరుతో వైరల్ అవుతున్న ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్. బుధవారం నుంచి ఓ పోస్టర్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ‘కేజీఎఫ్ 3’ ఫైనల్ డ్రాఫ్ట్ పూర్తయిందని చెబుతున్న ఈ పోస్టర్‌ను ప్రశాంత్ నీల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో రాకింగ్ స్టార్ యశ్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. అయితే, ఈ పోస్టర్ ఎంతవరకు నిజమనే దానిపై స్పష్టత లేదు. అది ప్రశాంత్ నీల్ అధికారిక ఖాతా నుంచి వచ్చిందా, లేక ఏదైనా పేరడీ అకౌంట్ నుంచి వైరల్ అయిందా అనే దానిపై చర్చ నడుస్తోంది. దీనిపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన ఎన్టీఆర్‌తో ‘డ్రాగన్’ సినిమా షూటింగ్‌లో నిమగ్నమై ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ తర్వాత ప్రభాస్‌తో ‘సలార్ 2’ చిత్రాన్ని పూర్తి చేయాల్సి ఉంది. ఈ రెండు భారీ చిత్రాలు పూర్తయ్యాకే ‘కేజీఎఫ్ చాప్టర్ 3’ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం కనిపిస్తోంది. కాబట్టి, వైరల్ అవుతున్న వార్తల్లో నిజం ఉన్నప్పటికీ, ఈ సినిమా మొదలవడానికి చాలా సమయం పట్టేలా ఉంది. అసలు విషయం తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చేవరకు వేచి చూడాల్సిందే.




# టీమిండియా యువ క్రికెటర్ ను సన్మానించిన మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవిని టీమిండియా యువ క్రికెటర్, తెలుగు తేజం తిలక్ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం చిరంజీవి నటిస్తున్న ‘మన శంకర వరప్రసాద్ గారు’ సినిమా సెట్స్‌లో ఈ సమావేశం జరిగింది. ఇటీవల జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై భారత జట్టు విజయంలో తిలక్ వర్మ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, యువ క్రీడాకారుడిని అభినందించేందుకు చిరంజీవి ఆయన్ను తన సెట్స్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను చిరంజీవి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న తీరును మెగాస్టార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చిరంజీవిలాంటి అగ్ర నటుడి నుంచి ప్రశంసలు అందుకోవడం పట్ల తిలక్ వర్మ తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. అనంతరం ‘మన శంకర వరప్రసాద్ గారు’ చిత్ర బృందం తిలక్ వర్మతో కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకుంది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఇద్దరు ప్రముఖులు ఒకేచోట కనిపించడంతో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకే ఫ్రేమ్‌లో సినీ, క్రీడా రంగాలకు చెందిన ఇద్దరు తారలు కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# దుల్కర్ సల్మాన్ ప్రొడక్షన్ హౌస్ పై క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు!

ప్రముఖ మలయాళ నటుడు, పాన్-ఇండియా స్టార్ దుల్కర్ సల్మాన్ స్థాపించిన నిర్మాణ సంస్థ ‘వేఫేరర్ ఫిల్మ్స్’ చుట్టూ ఓ తీవ్ర వివాదం ముసురుకుంది. ఆ సంస్థకు చెందిన అసోసియేట్ డైరెక్టర్‌నని చెప్పుకున్న ఓ వ్యక్తి, సినిమా అవకాశం ఇప్పిస్తానని నమ్మించి ఒక యువతిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలు మలయాళ చిత్ర పరిశ్రమలో కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై బాధిత యువతి ఫిర్యాదు చేయడంతో ఎర్నాకుళం సౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధిత యువతి పోలీసులకు అందించిన వివరాల ప్రకారం, దినిల్ బాబు అనే వ్యక్తి తాను వేఫేరర్ ఫిల్మ్స్‌లో పనిచేస్తున్నానని పరిచయం చేసుకున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న ఒక కొత్త చిత్రంలో హీరోయిన్‌గా అవకాశం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన యువతితో మొదట బాగానే ప్రవర్తించినా, ఆ తర్వాత అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో వెంటనే పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ఆరోపణలు మీడియాలో ప్రముఖంగా రావడంతో వేఫేరర్ ఫిలిమ్స్ యాజమాన్యం తక్షణమే స్పందించింది. దినిల్ బాబు అనే వ్యక్తితో తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. అతను తమ సంస్థ పేరును దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడని, అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. “మా సంస్థలో నటీనటుల ఎంపిక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉంటుంది. కాస్టింగ్ కాల్స్‌కు సంబంధించిన అన్ని వివరాలను కేవలం మా అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా మాత్రమే ప్రకటిస్తాం” అని ఆ ప్రకటనలో వివరించింది. సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావడంతో దుల్కర్ సల్మాన్ అభిమానులు, నెటిజన్లు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఒక ప్రముఖ నటుడి సంస్థ పేరు వాడుకుని ఇలాంటి మోసాలకు పాల్పడటం దారుణమని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు ప్రస్తుతం దినిల్ బాబు కోసం గాలిస్తున్నారు.





# మరోసారి పరోక్ష వ్యాఖ్యలతో బండ్ల గణేశ్ ట్వీట్

- సోషల్ మీడియాలో నిర్మాత బండ్ల గణేష్ స్పందన
- ‘ఆట ఎవరిదో జనాలు తీర్మానిస్తారు’ అంటూ పరోక్ష వ్యాఖ్యలు
- ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించాయోనని తీవ్ర చర్చ

టాలీవుడ్ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ తన సూటి వ్యాఖ్యలతో మరోసారి వార్తల్లో నిలిచారు. ఎప్పుడూ తనదైన శైలిలో మాట్లాడుతూ ఉండే ఆయన, తాజాగా సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ సినీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరి పేరునూ ప్రస్తావించకుండా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి ఉంటాయా అని నెటిజన్లు ఆసక్తిగా చర్చిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, బండ్ల గణేశ్ తన ఎక్స్ ఖాతాలో, “అది పీకుతా, ఇది పీకుతా అని మనం చెప్పాల్సిన పని లేదు. మాటలు మన చేతిలో ఉన్నా, ఆట ఎవరిదో జనాలు తీర్మానిస్తారు” అంటూ ఓ పోస్ట్ పెట్టారు. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆయన వ్యాఖ్యల వెనుక ఉన్న ఉద్దేశం ఏంటని, ఎవరిని లక్ష్యంగా చేసుకుని ఈ మాటలు అన్నారని ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల కాలంలో టాలీవుడ్‌లో కొందరు నిర్మాతల మధ్య సినిమాల విడుదల తేదీలు, సక్సెస్ క్రెడిట్‌కు సంబంధించిన విషయాలపై వివాదాలు నడుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండ్ల గణేశ్ చేసిన ఈ ట్వీట్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఆయన వ్యాఖ్యలు పరిశ్రమలో జరుగుతున్న తాజా పరిణామాలను ఉద్దేశించినవేనని చాలామంది అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా బండ్ల గణేశ్ పలు సందర్భాల్లో సినీ పరిశ్రమలోని పరిస్థితులపై తన అసంతృప్తిని పరోక్షంగా వెళ్లగక్కారు. ఇప్పుడు కూడా ఆయన ఎవరి పేరునూ నేరుగా ప్రస్తావించలేదు. అయినప్పటికీ, ఆయన చేసిన వ్యాఖ్యల తీరు చూస్తుంటే, పరిశ్రమలో కొందరి తీరుపై తన అసహనాన్ని వ్యక్తం చేసినట్లు స్పష్టమవుతోంది. మరి ఈ మాటల యుద్ధం వెనుక అసలు విషయం ఏంటో తెలియాలంటే వేచి చూడాల్సిందే.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com